# యూనిట్ - 1 : సమాజం మరియు విద్య

నోట్స్

**నిర్మాణం**

1.0 పరిచయం

1.1 అభ్యసనా లక్ష్యాలు

1.2 సమాజం అర్థం, దాని సంస్థలు

1.3 భారతీయ సమాజ పరిణామం

1.4 సమాజం, విద్యా సంబంధాలు

1.5 సమాజం యొక్క అవయవంగా పాఠశాల

1.6 సారాంశం

1.7 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

1.8 సంప్రదింపు గ్రంథాలు

1.9 పదకోశం/నిర్వచనాలు

1.10 అభ్యసన కృత్యాలు

## 1.0 పరిచయం

ఈ అధ్యాయంలో మీరు సమాజం అంటే ఏమిటి, భారతీయ సమాజం యొక్క స్వభావం, వ్యక్తిగత మరియు సమాజానికి మధ్యగల సంబంధాలను గురించి తెలుసుకుంటారు. సమాజం అనేది కుటుంబం, విద్య, మతం, రాజకీయ ఆర్థికపరమైన సంస్థలను కలిగి ఉంటుంది. ఈ సంస్థల ద్వారా మీరు సమాజం యొక్క ప్రాథమిక నిర్మాణం మరియు విధిని తెలుసుకుంటారు. ఈ యూనిట్ శీర్షికగా సమాజం, విద్యగా పేర్కొనటం జరిగింది. అందువల్ల సమాజం, విద్యావ్యవస్థల మధ్యగల సంబంధాలను ఎక్కువ ప్రాధాన్యతగల అంశాలుగా గుర్తించి చర్చించటం జరిగింది. విద్యా సంస్థలు అనేవి సమాజంలో ఒక ముఖ్యమైన భాగంగా ఉన్నాయి. అభ్యసన సామాజిక ఉత్పాదకాలుగా పనిచేస్తున్నాయి. అందువల్ల మీరు సమాజం లేదా మానవజాతి అభివృద్ధికి విద్యా వ్యవస్థ ప్రధాన సహకారం అని నేర్చుకుంటారు. దీనికి విరుద్ధంగా విద్యా సంస్థల స్వభావం, అభివృద్ధి అనేది సమాజం యొక్క విలువలు, కట్టుబాట్లు ద్వారా వాటితో పాటుగా సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక మరియు రాజకీయ అంశాలపై కూడా ఆధారపడి ఉంటుంది.

## 1.1 అభ్యసనా లక్ష్యాలు

ఈ భాగాన్ని అధ్యయనం చేసిన తర్వాత మీరు

(ఎ) సమాజాన్ని నిర్వచించి, దాని సంబంధిత సంస్థలను, వాటి సంబంధాలను, విధులను చర్చిస్తారు.

(బి) భారతీయ సమాజం యొక్క స్వభావం, దాని పరిణామం మరియు విద్యా వ్యవస్థతో దానికి గల సంబంధాన్ని వర్ణించండి.

(సి) సమాజం మరియు విద్యకు గల మధ్య సంబంధాలను విశ్లేషించండి.

(డి) సమాజంలో అంగంగా పాఠశాల పాత్ర గురించి చర్చించండి.

## 1.2 సమాజం అర్థం, దాని సంస్థలు

సమాజం అనేది సంబంధాలను కలిగి ఉన్న ఒక అల్లిక వంటిది. ఈ సంబంధాలు ప్రాథమికంగా మానవ ప్రవర్తనను మరియు సమాజంలోని వివిధ సంస్థలను అవగాహన చేసుకోవటానికి మౌలికమైనవి. మీరు కచ్చితంగా మీ కుటుంబం, సంఘం మరియు సమాజంలోని వివిధ రకాలైన సంబంధాలను గురించి అవగాహన కలిగి ఉండాలి. కుటుంబంలోని కొన్ని సంబంధాలు తల్లి, తండ్రి, కొడుకు, కుమార్తె, భర్త, భార్య, సోదరుడు, సోదరి ఈ సంబంధాలను ప్రాథమిక సంబంధాలు లేదా బంధువులు అంటారు. అత్త, మామ, మేనకోడలు, మేనకొడుకు వీటిని ద్వితీయ సంబంధాలుగా- బంధువులుగా, స్నేహితులు, పొరుగు సంబంధాలు అనేక ఇతర సారూప్య సంబంధాలు వంటి వాటిని తృతీయ బంధువులు అంటారు. ఈ సాంఘిక సంబంధాలను సమాజంలో వాటి పాత్ర, హోదాను బట్టి అర్థం చేసుకోవచ్చు.

పాత్ర అనేది ఒక వ్యక్తి యొక్క చర్యలతో కూడుకొన్నది. ఒక ఉపాధ్యాయుడు పాఠశాలలో తరగతిగదిలో బోధన మదింపు, సమూహ కృత్యాలు మూల్యాంకనం, పాఠశాల పరిపాలన వంటి వివిధ చర్యలను నిర్వహిస్తాడు. అదేవిధంగా అతడు కుటుంబంలో వివిధ పరిస్థితులకు అనుగుణంగా విభిన్న చర్యలను చేస్తాడు. అందువల్ల ఒక వ్యక్తి తన నిత్య జీవితంలో బహుళ పాత్రలు నిర్వహిస్తాడు. ఒక వ్యక్తి రోజువారీ కార్యక్రమాలలో అనేక పాత్రలను నిర్వహిస్తాడు. ఉదాహరణకి ఒక వ్యక్తి తన పిల్లలకు తండ్రిపాత్రను, తన తల్లిదండ్రులకు కుమారుడి పాత్రను, భార్యకు భర్త పాత్రను, విద్యార్థులతో గురువుగా, తోబుట్టువులకోసం బాధపడటం ఇలా అనేక పాత్రలు కలిగి ఉంటాడు. ఈ పాత్రలు సామాజిక మార్పుతో పాటు పాత్ర కూడా మారుతుందని తెలుస్తుంది. ప్రతిపాత్ర సామాజిక స్థానంతో ముడిపడి ఉంటుంది. దీనినే సామాజిక స్థితి అంటారు.

పాత్ర మరియు స్థితి ఈ రెండు సమాజంలోని నియమాలు మరియు విలువలతో నియంత్రించబడతాయి. ఇంకో మాటలో చెప్పాలంటే నియమాలు మరియు విలువలు అనేవి ఏ సమాజంలోనైనా సామూహిక మనస్సాక్షిగా అలిఖిత రాజ్యాంగంగా చెప్పవచ్చు. ఇవి ఎక్కువగా

సమాజంలోని సభ్యుల మధ్య ఆంక్షలు (బహుమతి, శిక్ష) లతో జతపరచబడినది. అందువలన సామాజిక ఆందోళనలను అర్థం చేసుకోవడానికి పాత్ర హెూదా, నియమాలు మరియు విలువలు అనేవి ప్రముఖ పాత్రను పోషిస్తాయి.

"సమాజం" అనే పదానికి మూలం లాటిన్ పదంలోని "సోషియాటీస్". దీని అర్థం స్నేహితుడు లేదా మిత్రుడు. ఈ పదం సమూహంలో సభ్యుల మధ్య సంబంధాన్ని లేదా పరస్పర చర్యను వివరిస్తుంది.

సమాజం అనే భావాన్ని అనేక మంది సామాజిక తత్వవేత్తలు, మానవ శాస్త్రవేత్తలు, సాంఘిక శాస్త్రవేత్తలు నిర్వచించారు. వీరిలో ఎక్కువ మంది అభిప్రాయం ప్రకారం సమాజం అనేది రెండు ప్రాథమిక భావనలు కలిగిఉంది. మొదటిది సామాజిక చర్యలో మరియు రెండవది పరస్పర చర్య. అమెరికన్ సామాజిక శాస్త్రవేత్త మకైవర్ మరియు ఫేజ్ దృష్టిలో "సమాజం అంటే ఒక వ్యవస్థలో సమాజ విధానాలు అధికారం, పరస్పర సహకారాల వినియోగం, అనేక సమూహాలు, విభాగాల యొక్క ఉపయోగం మరియు మానవ ప్రవర్తనను, స్వేచ్ఛను నియంత్రించేది". అందువల్ల సమాజాన్ని ఎక్కువ సమూహ ప్రజల మధ్య జరిగే పరస్పర సహకారంగా మనం పరిగణించవచ్చు. సమాజంలో ఒకే విధమైన భౌగోళిక, సాంస్కృతిక, జీవిత అంశాలను పంచుకోవటం జరుగుతుంది. సమాజం అనేది విశాలమైనది మరియు విస్తృతమైనది. ఇది గ్రామీణ సమాజం నుండి ప్రపంచ మానవ సమాజం వరకు విస్తరించి ఉన్నది. ఆదిమ సంస్కృతి నుండి ఆధునిక సంస్కృతి వరకు, కాలం మరియు ప్రదేశంతో భిన్నంగా ఉంది. అయితే సంఘం మరియు సమాజం అనే భావనలు రెండు ఒకటే కాదు. సమాజం అనేది ఒక వియుక్తమైన మరియు సాధారణ భావన. అయితే సంఘం సమాజంలో భాగంగా ఉంటుంది. కచ్చితమైన భూభాగాన్ని మన అనుభూతిని సాంస్కృతిక సారూప్యతను కలిగి ఉంటుంది. టాల్కట్‌పార్సన్ అనే అమెరికాన్ సామాజిక వేత్త సామాజిక వ్యవస్థ అనే పదాన్ని సమాజం కోసం ఉపయోగించాడు. పరస్పర చర్య అనేది మానవ ప్రవర్తనను వివరించే ప్రాథమిక విభాగం. అతడు పరస్పర చర్యలో పాల్గొన్న వ్యక్తుల యొక్క బహుళత్వం తప్ప ప్రతిచర్య సామాజికం కాదు అని భావించాడు.

**వ్యక్తిగత – సమాజం**

ప్రతివ్యక్తి ఏదో ఒక సమాజంలో లేదా ఇతర సమాజాలలో సభ్యుడిగా ఉంటాడు. సమాజంలో సభ్యుడిగా సమాజంచే గుర్తించదగిన వివిధ సంస్థలను గురించి మీరు తెలుసుకోవాలి. సమాజాన్ని అర్థం చేసుకోవటానికి సామాజిక సంబంధాలను, దాని మార్పులను గమనించాలి. సమాజం దాని ప్రాథమిక విభాగాలయిన సామాజిక సంస్థలు వాటి సాంఘిక ప్రాబల్యాలను గురించి తెలుసుకోవాలి. సమాజం మానవ ప్రవర్తన మరియు సామాజిక సంబంధాలు మృదువైన పనితీరును, సులభమైన పద్ధతిలో గుర్తించే విధంగా వివిధ కోణాలకు వర్తింపజేసే నియమావళిని సూచిస్తుంది. ఒక నిర్దిష్ట సమాజానికి చెందిన నియమాలు మరియు విలువలను అనుసరించి వేర్వేరు పాత్రలు పోషించే కుటుంబం, విద్య, మతం, ఆర్థిక, రాజకీయ వంటి కొన్ని ముఖ్యమైన సంస్థలు ఉన్నాయి. వాటిని ఇప్పుడు మనం సవివరంగా అధ్యయనం చేద్దాం.

నోట్స్

1. **కుటుంబం :** పిల్లలు తమ మొదట అభ్యసనాన్ని ప్రారంభించిన మొదట పాఠశాల కుటుంబం. ఉపాధ్యాయుడు తల్లి మరియు కుటుంబ సభ్యుల పాత్రను పోషిస్తాడు. నియత విద్యావ్యవస్థలోని ఉపాధ్యాయుడు విద్యార్థి మరియు తల్లిదండ్రులు కూడా సమాజంలో సభ్యులుగా ఉంటారు. వారు సమాజంలో సాంస్కృతిక సంపదను విలువలను కూడా కలిగిఉంటారు. ఈ సామాజిక సాంస్కృతిక సంపద సాధారణ సంప్రదింపు అభ్యసనం మరియు నిర్మాణాత్మక సూచనలకు దారితీసింది. అన్ని కాలాల్లో కుటుంబం సమాజానికి ప్రధాన, ఒక ప్రాథమిక సామాజిక సంస్థగా ఉంది. కుటుంబం అనేది ఏ సమాజం మరియు సంఘంలోనైనా ప్రాథమిక విభాగంగా ఉంటుంది. వ్యక్తి సమాజం లేదా సంస్థలో చేరడానికి పనిచేస్తుంది. ఇది దాదాపు ప్రపంచ వ్యాప్తంగా సార్వజనీన ఉనికిని కలిగి ఉంది. కుటుంబం అనేది అనేక విధులను కలిగి ఉంటుంది. సమాజంలో వ్యక్తిగత వివాహ బంధాన్ని నియంత్రించకుండా తన విధిని నిర్వహిస్తుంటుంది. చట్టబద్ధమైన పునరుత్పత్తిని యువతపై శ్రద్ధను మరియు మానవ ప్రవర్తనను నియంత్రిస్తుంది. కనీస వినియోగపరమైన ఆర్థిక విభాగంగా పనిచేస్తుంది. ఇది వివాహం బంధుత్వం వంటి ఇతర పాత్రదారుల విధులను కూడా కల్గి ఉంటుంది. దాదాపుగా మానవ సమాజంలో కుటుంబం అనేది ఒకే విధంగా ఉంటుంది. అయితే నిర్మాణపరంగా లేదా పనితీరుపరంగా కాలానుగుణంగా సమాజాల మధ్య వ్యత్యాసం అనేది ఉండవచ్చు.

2. **మతం :** మతం ఒక విశ్వజనీన సంస్థ ఇది పురాతన కాలం నుండి ఆధునిక కాలం వరకు ప్రముఖ పాత్రను పోషిస్తుంది. ఫ్రెంచ్ సోషియాలజిస్ ఎమిలిడర్కైమ్ "మతం అనేది పవిత్ర విషయాలు, నమ్మకాలు మరియు పద్దతుల యొక్క ఏకీకృత వ్యవస్థగా" నిర్వచించారు. సమాజంలో మతానికి క్రియాత్మక పాత్ర ఉందని, క్లార్క్ మార్క్స్ మినహా అందరికీ ఏకాభిప్రాయం ఉంది. అయితే కొన్నిసార్లు మతం సమాజంలో దృఢంగా ఉండటంవల్ల కూడా ఉపయోగకరంగా ఉండకపోవచ్చు. మతం యొక్క అత్యంత ముఖ్యమైన విధులలో సామాజిక నియంత్రణ ఒకటి.

3. **ఆర్థిక వ్యవస్థ :** ఆర్థిక సంస్థ అనేది నియమాలు, విధానాలు మరియు నిబంధనలను సూచిస్తుంది. ఉత్పత్తి, పంపిణీ, వినియోగం అదే విధంగా పనిచేసే వ్యవస్థలను నమూనాలను గురించి ఇది తెలియజేస్తుంది. ఏ సమాజ అవసరాలు తీర్చాలన్నా అభివృద్ధి చెందాలన్నా కచ్చితంగా ఆర్థిక కార్యకలాపాలు అనేవి ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఆర్థిక వ్యవస్థ అనేది ఏ సమాజానికి అయినా ప్రాథమిక నిర్మాణంగా, ఇతర సంస్థలన్నీ కూడా ఈ ఆర్థిక వ్యవస్థపైనే ఆధారపడి ఉంటాయని కార్ల్ మార్క్స్ భావిస్తారు.

4. **విద్య :** ప్రతి సమాజంలో విద్యా ప్రక్రియ అనేది జరుగుతుంది. అయితే దాని రూపాలు ఒక సమాజం నుండి మరో సమాజానికి మార్పు చెందుతాయి. ప్రతి సమాజంలో విద్య యొక్క సాధారణ విధులు రెండు కలవు. మొదటిది సార్వత్రిక విధి, సమాజంలోని సభ్యులను సాంఘికీకరణం చెందే విధంగా చేయటం, సంస్కృతిని రాబోయే తరాలకు అందించటం.

రెండవ విధి సమాజ అవసరాలకు అనుగుణంగా మానవ వనరులను తయారుచేయటం. సంఘం, కుటుంబం, సహచరుల బృందం, నియత విద్యా సంస్థలు అనేవి ప్రధానంగా సాంఘికీకరణకు ఉపకరించే సంస్థలు. దీనితోపాటు విద్య యొక్క విధులు అనేకం ఉన్నాయి. అవి సామాజిక చలన శీలత, తరాలలో మార్పు సమాన అవకాశాలు, పోటీ మరియు సాధనల సూత్రం ఆధారంగా ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థ విద్యా వంతులైన మరియు పోటీదారుడి అతని లేదా ఆమె హోదాను మెరుగుపరుస్తుంది.

5. **రాజకీయం :** ప్రతి సమాజం కొన్ని నియమ నిబంధనలను కలిగి ఉంటుంది. రాజకీయ సంస్థలు ఒక వ్యవస్థ ద్వారా నియంత్రించబడే సంస్థలుగా లేదా చట్టబద్ధమైన శక్తిగా నిర్వచింపబడ్డాయి. టి.బి. బొట్టోమోర్ "రాజకీయాలు అనేవి ముఖ్యంగా సమాజంలోని శక్తి మరియు అధికారాల విభజన"గా పేర్కొన్నాడు.

ఈ ప్రాథమిక సంస్థలు, వాటి ప్రాబల్యం కొద్దిగా వైవిధ్యంతో ఉండి దాదాపు సార్వత్రికమైనవి. ఈ సంస్థల నిర్మాణం మరియు విధులు సమయాన్ని బట్టి మారుతూ ఉంటాయి. వాటిని సామాజిక ప్రక్రియల ద్వారా అర్థం చేసుకోవచ్చు. సాంఘిక ప్రక్రియ అనేది సాంఘిక పరస్పర చర్యల యొక్క మార్పును వివరిస్తుంది. వివిధ సంస్థలలో కూడిన నిర్మాణంలో సాంఘిక చర్యలు జరుగుతాయి. సాంఘికీకరణ మరియు సాంఘిక నియంత్రణ అనే రెండు ముఖ్యమైన సామాజిక ప్రక్రియలను మనం తరువాత అధ్యయనం చేస్తాము. రెండవది పాఠశాల మరియు సంఘం మధ్య ఆధికారికంగా మరియు ఉద్యోగ సామ్యకంగా పరస్పర సహకారం పెరిగింది.

ఈ ప్రక్రియ ననుసరించి పాఠశాలలు అనేవి గొప్ప నిర్మాణాత్మకమైనవి ఎందుకంటే వాటిని సంఘం మరియు సమాజానికి దూరంగా ఉంచటంవల్ల విద్యార్థి లేదా ఉపాధ్యాయుడు మరియు తల్లిదండ్రులవలే ఏదో ఒక వ్యక్తిగత దృక్పథం నుండి పాఠశాలను చూసేందుకు మేము తగిన వారమని "జాన్‌డ్యూయి" రాశారు. మారుతున్న ఈ పరిస్థితి ఫలితంగా పాఠశాల పాత్ర మరియు బాధ్యత పెరిగింది. ఒక వేళ మనం సమాజాన్ని ఒక సాంఘిక వ్యవస్థగా అనుకున్నట్లయితే దానిని కుటుంబం, విద్య, మతం, ఆర్థిక, రాజకీయాలు అని పిలువబడే అయిదు ఉప వ్యవస్థలుగా విభజించవచ్చు. ప్రతి ఉపవ్యవస్థ మొత్తం సమాజాన్ని సుస్థిరపరచడానికి మరియు కాపాడటానికి తన స్వంత విధులను నిర్వహిస్తుంది. ఈ విధంగా అన్ని విద్యా సంస్థలు సమాజంలో ముఖ్యమైన భాగాలు అని మనం చెప్పగలము.

ఈ భాగంలో సమాజం అనే భావనను చదివారు మరియు సంస్థలలో దాని యొక్క సంబంధాలను గూర్చి తెలుసుకున్నాము ఇప్పుడు ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ మీ ప్రగతిని సమీక్షించుకోండి.

నోట్స్

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1**

**సూచిన** ఎ) మీ సమాధానాన్ని 50 పదాలలో వ్రాయండి.

బి) ఈ యూనిట్ ముగింపులో సాధ్యమయిన సమాధానాలలో మీ జవాబును తనిఖీ చేసుకోండి.

1. సమాజం అంటే అర్థం ఏమిటి ?

..................................................................................................

..................................................................................................

..................................................................................................

2. సమాజంలో కుటుంబం పాత్ర గురించి చర్చించండి.

..................................................................................................

..................................................................................................

..................................................................................................

## 1.3 భారతీయ సమాజ పరిణామం

భారతీయ సామాజిక వ్యవస్థ చాలా పురాతనమైనది మరియు సంక్లిష్టమైనది. భారతీయ ఉపఖండ సామాజిక పరిణామం ప్రారంభ మరియు మధ్యరాతియుగాల నుండి మూలాలను కలిగి ఉంది. లోతైన అస్థిరమైన భారతీయ చరిత్ర తరుచుగా పురాతన మరియు అతి పెద్ద నాగరికతతో (సింధూలోయ నాగరికత) ముడిపడి ఉంది. అభివృద్ధి చెందిన పట్టణ ప్రణాళిక రచన వ్యవస్థ రాగి, మరియు బంగారం సంబంధించిన జ్ఞానం, బరువు, కొలతలు వంటి ప్రమాణాల ప్రామాణీకరణ ఆర్థిక, రాజకీయ సంస్థల ఇతర సాక్ష్యాలు కలిగిన వ్యవస్థీకృత పౌర జీవితంలో ఇవి ముఖ్యమైనవి అని పురావస్తు ఆధారాలు వెల్లడిస్తున్నాయి. వేదకాలంలో నాలుగు వేదాలు, శ్లోకాలు, కర్మ పద్ధతులు, వైదిక నమూనా అభివృద్ధికి బోధన ప్రేరణకు ప్రసిద్ధిచెందింది.

చారిత్రాత్మకంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి వలస వచ్చిన అనేక దేశాలకు చెందిన ముఖ్యంగా సకాస్, పార్థియన్, కుశానులు, మంగోలులు, మెఘల్‌లు, పోర్చుగీసు వారు, బ్రిటీషు, ఫ్రెంచ్, డచ్ మరియు ఇతరులు ఈ సమూహాలన్ని కూడా భారతీయ ఉపఖండంలో వారి వారి సంస్కృతులను కూడా ఇక్కడ నిర్వహించాయి. సుదీర్ఘకాలంలో ఈ సాంస్క ృతిక సంబంధాలన్నీ పరస్పర ప్రభావం చూపాయి. ఈ ఉపఖండాన్ని విభిన్న సంస్క ృతుల 'ద్రవీభవన స్థానంగా" గా సృష్టించాయి. దీని ఫలితంగా భారతదేశంలో విభిన్న సంస్కృతులు, ప్రపంచ మతాచారాల యొక్క అనుచరులు కలసి ఈ దేశంలో నివసిస్తున్నారు. దీన్ని సంక్లిష్ట సామాజిక నిర్మాణంగా పరిగణించవచ్చు. వివిధ జాతులు, కులాలు, మతాలు, మరియు భాషల ఉనికి ద్వారా గుర్తించదగిన మరో విశిష్ట

లక్షణంగా చెప్పవచ్చు. ఇటువంటి సంక్లిష్టత మరియు వైవిధ్యం ఉన్నప్పటికీ, వైవిధ్యంలో ఐక్యత అని పిలువబడే ఒక గుర్తింపు ఉంది.

**వైవిధ్యంలో ఐక్యత (భిన్నత్వంలో ఏకత్వం) :**

భిన్నత్వంలో ఏకత్వం భారతదేశం యొక్క గుర్తింపు. ఇది మీరు మీ చిన్నతనం నుండి వింటున్నదే. ఈ లక్షణం విదేశీరాయబారులచే గుర్తింపబడినది. మెగస్తనీస్ (క్రీ.శ 315), ఫాహిసేన్ క్రీ.శ (405 – 11), మార్కోపోలో (క్రీ.శ 1288), ఇబ్ బటూటో (క్రీ.శ. 1325 – 51) మరియు ఇతరులు ఇక్కడ వైవిధ్యంలో ఐక్యత ఉన్న భారతీయ సాంఘిక వాస్తవికత గురించి చర్చించారు. భారతీయ సమాజంలో వైవిధ్య కారకాలు బహుళ జాతులు, అనేక కులాలు, ఉపకులాల సమూహాలు, అన్ని ప్రధాన మతాలు, భాషలు, విభాగాలు విభిన్న సాంస్కృతిక ప్రాంతాలు చెబుతాము.

**వైవిధ్యం యొక్క లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి :**

1. **జాతులు :** బి.యస్ గుహ భారతీయ జనాభాను ఆరు ప్రధాన జాతి లక్షణాలుగా గుర్తించారు. అవి. నెగ్రిటో, ప్రోటో ఆస్ట్రోలాయిడ్, మంగోలాయిడ్, మెడిటేరానియన్, వెస్టర్న్ బ్రెచెస్ఫల్స్ మరియు నోర్డిక్. మొదటి మూడు జాతులు పురాతన నివాసితులు అయినప్పటికీ ఈ స్వచ్ఛమైన భావన సాంఘిక చలనశీలత వలన సాంఘిక వాస్తవికత కాదు. ఇప్పుడు ఒక “జాతి పదం” ‘జాతి సమూహం’గా ఉపయోగిస్తారు.

2. **కులాలు :** కులం కూడా సర్వ సాధారణంగా మరియు విస్తృతంగా వ్యాపించి ఉన్న భారతీయసాంఘిక వాస్తవికత. భారతదేశ మానవ పరిణామ సర్వే ననుసరించి భారతదేశంలో 4600 కన్నా ఎక్కువ కులాలు లేదా ఉపవర్గాలు ఉన్నాయి. ఇవి సంఘం ఆధారిత భారతదేశంచే గుర్తింపబడినవి. ఇది వర్ణ వ్యవస్థతో వ్యత్యాసాన్ని కలిగి ఉన్నాయి. ఇది చాలా ఊహాత్మక వర్గీకరణ మరియు వచనం నుండి తీసుకున్న సూచన కులం. సమాజంలో కులం సాంఘిక స్థితి మాత్రమే కాకుండా, ఆర్థిక మరియు రాజకీయ ప్రవర్తనకు కూడా నియంత్రిస్తుంది.

3. **మతాలు :** ప్రపంచంలోని ప్రధాన మతాలు బౌద్ధమతం, క్రైస్తవ మతం, హిందూమతం, ఇస్లాం, జైన మతం, యూదులు, జోరాష్ట్రియన్. అనేక విభిన్న మతాలు వారి అనుచరులు భారతదేశ సమాజంలో నివసిస్తున్నారు.

4. **కులాలు :** కుల మరియు ఉపవర్గాల సమూహాలకు మించి, 700 జనాభాకంటే ఎక్కువ విభిన్న గిరిజన మరియు జాతి సమూహాలు ఉన్నాయి. జాతి సంఘాలు భారతజనాభాలో దాదాపు 7.5 శాతం ఉన్నారు. వారు కులవ్యవస్థకు బయట ఉన్నారు. ఒంటరిగా ఇతర సాంస్కృతిక సమూహాలతో వేరువేరుగా ఉన్నారు. అయితే స్వాతంత్ర్యం తరువాత వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ విధానాలు ఏకీకరణ ప్రక్రియను ప్రారంభించాయి.

నోట్స్

5. **భాషలు మరియు ఇతర సాంస్కృతిక వైవిధ్యం :** సంస్కృతి అనేది విస్తృత భావన అని మన అందరికీ తెలుసు. ఇక్కడ వైవిధ్యంలో మిగిలిన ఇతర కారకాలు కూడా ఉన్నాయి. విభిన్న భాషలు, వైవిధ్యమైన సాంస్కృతిక ప్రాంతాలు ఉన్నాయి. గ్రియెర్సన్ననుసరించి భారతదేశంలో 179 భాషలు మరియు 544 మాండలికాలు ఉన్నాయి. కాని ఈ అంచనాను ఇప్పటికీ ధృవీకరించవలసి ఉంది. అయినప్పటికీ భారతరాజ్యాంగం 22 ప్రాంతీయ భాషలను జాబితాలో చేర్చింది. వీటిలో కొన్ని భాషలను మినహాయించారు. అవి భిల్, గోండి, కుమౌని, తులు, కురుఖ్ మరియు ఇతర భాషలు. అదే విధంగా వైవిధ్యమైన సాంస్కృతిక కారకాలు భాషలు మాండలికాలు, దుస్తులు, ఆహారపు అలవాట్లు, ఇతర పద్ధతుల పరంగా కూడా భారతదేశాన్ని భిన్న సంస్కృతులున్న ప్రాంతాలుగా విభజిస్తుంది. మరియు ఐక్యత యొక్క లక్షణాలు పైన పేర్కొన్న వైవిధ్యం లక్షణాలతో కొనసాగాయి. అందువలన భిన్నమయిన లక్షణం ఎప్పుడు ఘర్షణ, వివాదానికి కాదు, కలసి జీవించటానికి. యమ్.ఎన్ శ్రీనివాస్ హిందూ మతంలో స్వాభావిక ఐక్యత యొక్క లక్షణాన్ని చూశారు. ఇది మూడు నుంచి నాలుగు వంతులకు పైగా జనాభాను సూచిస్తుంది. ఐక్యత యొక్క లక్షణాలు భారతీయ జాతి నిర్మాణంలో గణనీయమైన ప్రముఖ పాత్ర పోషిస్తాయి.

1. **ఒకే రాజకీయ సంస్థ :** రాజకీయంగా, భారతీయ ఉపఖండం దాదాపు ఒకే రాజ్యం క్రింద ఉండేది. ప్రాచీన సామ్రాజ్యంలోని చంద్ర గుప్త మౌర్య కాలం నుండి గుప్తుల కాలం వరకు మరియు మొఘల్ కాలం నుండి బ్రిటీష్ కాలం వరకు స్పష్టంగా ఒక రాజకీయ పాలనగా గుర్తించబడింది. పురాతన కాలం నుండి ఆధునిక కాలం వరకు కొంత అసమానతలు తప్ప భారత ఉపఖండం దాదాపుగా ఒకే రాజకీయ ఐక్యతను కలిగి ఉంది.

2. **భారత ఉపఖండం యొక్క భూభాగ సమగ్రత :** భౌగోళికంగా మొత్తం ఉపఖండాన్ని హిమాలయాలు, భారతీయ సముద్రం వేరు చేసినప్పటికీ ఒకే గుర్తింపు ఉంది. అయితే ఇది ఉత్తర హిమాలయాలు ఆరావళి శ్రేణుల మధ్య కొంత భౌగోళిక మార్పు ఉన్నప్పటికీ, శక్తివంతమైన నదీవ్యవస్థచే ఐక్యమై భారతదేశ ఉపఖండం ఒకే భూభాగ సమగ్రతను కలిగి ఉంది.

3. **ఒకే సంస్కృతి :** ఒకే సంస్కృతి భారతదేశ చరిత్రను ప్రతిబింబిస్తుంది భారతదేశ పాలకులలో గొప్ప చక్రవర్తి అశోకుడు. అహింసా సూత్రాలతో, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా, భారతీయ సమైక్యత, సాంస్కృతిక మరియు మత సామరస్యాన్ని సాధించాడు. మొఘల్ చక్రవర్తి అక్బర్ యొక్క మత భావన దిన్ – ఇ – ఇలాహి. దీనిని హిందూ, ఇస్లాం మతం యొక్క సంశ్లేషణ అని కూడా పిలుస్తారు. మన గ్రామాలలో వివిధ మతాలవారు కలసి మెలసి జీవిస్తుంటారు. ఒకరి పండగలను మరొకరు జరుపుకుంటారు. దీనిని బట్టి భారతీయులు ఒకరితో ఒకరు ముడిపడి ఉన్నారని కలిసిమెలసి జీవిస్తున్నారని అర్థం చేసుకోవచ్చు.

నోట్స్

**4.** **వర్ణ వ్యవస్థ :** వర్ణ నమూనా మరియు వర్ణ ఆశ్రమం వ్యవస్థ మొత్తం భారతదేశాన్ని ఒకే సమాజంగా ఉంచుతుంది. సాంఘిక వర్గీకరణ యొక్క వర్ణ నమూనా ఏదైనా నిర్దిష్ట ప్రాంతానికి మాత్రమే పరిమితం కాదు. భారతదేశంలోని అన్ని సామాజిక సమూహాలను మరియు వారి ప్రత్యేక పాత్రను, హోదాను ఇది వివరిస్తుంది.

**5.** **చారిత్రకత :** భారత ఉపఖండం యొక్క సుదీర్ఘమైన చారిత్రకత ప్రత్యేకమయిన సాంస్కృతిక సంప్రదాయం 5000 సంవత్సరాల పూర్వ సమాజంలోని సాంస్కృతిక సమన్వయం, సమ్మిళిత మరియు శోషణ నిర్మాణం. అలాగే ఇది కొత్త సాంఘిక సాంస్కృతిక సమూహాలు ఏర్పడటంలో దాని ప్రత్యేకతను కలిగి ఉంటుంది. కుల, ఉపకులాలను మనం గమనించినట్లయితే సామాజిక ఉద్యమ ప్రక్రియలో అనేక సమూహాలు మనకు కనిపిస్తాయి.

**6.** **హిందూ మతానికి వెలుపల కుల వ్యవస్థ ఉనికి :** కులాలు మరియు ఉపకులాలు హిందూ సాంఘిక క్రమం యొక్క ఆధారంగా ఉన్నాయి. అయితే ఈ కులాలు దీర్ఘకాల చారిత్రక సామాజిక స్తరీకరణ మరియు హిందూ మత విశ్వాసాల ఉనికి తెలియజేస్తుంది. 1991 నాటి ఆంథ్రోపాలజికల్ సర్వే ననుసరించి భారతీయ ముస్లింలలో కూడా ఆధారిత వర్గాలు ఉన్నాయి. ఇది ఈ ఉపఖండంలోని సాంస్కృతిక సమ్మేళనం గురించి తెలియజేస్తుంది.

కాబట్టి ఒక వైపు జాతి, కుల, మత, సంస్కృతి మరియు వర్గాల పరంగా వైవిధ్యాలు ఉన్నాయి. మరోవైపు భారతీయ ఉపఖండంలో ఒకే రాజకీయ సంస్థ, ప్రాదేశిక సమగ్రత ఉనికిలో ఉన్న అన్ని ప్రధాన మతాలు వంటి ఏకీకరణ లక్షణాలను మనం కలిగి ఉన్నాము. కుల, వర్ణ వ్యవస్థలాంటివి భారతదేశంలో ఉన్నాయి. రెండవది విద్య యొక్క లక్ష్యం వివిధ సాంఘిక పరిస్థితులలో సజాతీయత, భిన్నత్వంలో భేదాలు రాకుండా వీటిని శాశ్వతంగా పటిష్టం చేయడం. విద్య అనేది జాతి నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. దీనిని సేంద్రియ సంఘీభావం అని దర్ఖీమ్ పిలుపునిచ్చాడు. ఎ.ఆర్. దేశాయ్ (1976) తన పుస్తకం "భారతీయ జాతీయ వాదం యొక్క సాంఘిక నేపథ్యం"లో స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో భారతీయ జాతీయవాదం యొక్క సామర్థ్యం మరియు పరిణామం గుర్తించి వివరించాడు. స్వాతంత్ర్యపోరాట సమయంలో పైన పేర్కొన్న గుర్తింపు పొందిన వర్గాలు వివిధ రకాల అడ్డంకులు ఉన్నప్పటికీ భారతజాతీయ కాంగ్రెస్ అనే గొడుగు క్రింద అందరూ కలసి పనిచేశారు. విభిన్న వర్గాలు గుర్తింపు కలిగిన వారు దేశం కోసం పోరాటం చేశారు.

రెండవ విభాగంలో భారతీయ సమాజం ప్రధాన సందర్భాలు, జాతి నిర్మాణ ప్రక్రియలో దాని పరిణామం గురించి చర్చించబడింది.

ఇప్పుడు మీ ప్రగతిని పరిశీలించడానికి క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి.

నోట్స్

**మీ ప్రగతిని సమీక్షించుకోండి- 2**

**సూచిన** ఎ) మీ సమాధానాన్ని 50 పదాలలో రాయండి.

బి) ఈ పాఠ్య ముగింపులో ఇచ్చిన సమాధానంతో మీ సమాధానాన్ని సరిచూసుకోండి.

1. భారతీయ సమాజం యొక్క లక్షణాలను నాలుగింటిని చర్చించండి.

.............................................................................................

.............................................................................................

.............................................................................................

2. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి భారతదేశానికి వచ్చిన వలసదారుల ప్రధాన సమూహాల జాబితాను తయారుచేయండి.

.............................................................................................

.............................................................................................

.............................................................................................

## 1.4 సమాజం మరియు విద్యాసంబంధాలు

విద్య సాధారణంగా సమాజానికి పునాదిగా కన్పిస్తుంది. ఇది ఆర్థిక సంపద, సాంఘిక సంపద, రాజకీయ స్థిరత్వాన్ని కలిగి ఉంటుంది. విద్య ఏ ఆధునిక సమాజం యొక్క అభివృద్ధి కైనా ఇది ప్రధాన అంశం. ఏ ప్రాంత యొక్క మొత్తం అభివృద్ధికైనా అత్యంత ముఖ్యమైన సూచిక. ఎమిలేదుర్ఖీమ్ సమాజం మరియు సంస్కృతిని కాపాడటంలో విద్యా వ్యవస్థ యొక్క పాత్రను నొక్కి చెప్పటం జరిగింది. సమాజాలలో చాలా ముఖ్యమైనవి కుటుంబాలు మరియు ప్రాథమిక సమూహాలు. ఇవి ప్రత్యేకించి సంక్లిష్ట సమాజాలలో సమాజం ఆశించే విధంగా యువతను పూర్తిగా సిద్ధంచేయవు. జాన్డ్యూయి ఈ అంశంపై విస్తృత రచనలు చేశాడు. అతని రెండు రచనలు. 1 పాఠశాల మరియు సమాజం (1899), 2. ప్రజాస్వామ్యం మరియు విద్య (1916). ఇతను పాఠశాలను చిన్న సమాజంగా మరియు ప్రతిబింబంగా నిర్వచించాడు. సాంఘిక పురోగతి మరియు ప్రజాస్వామ్యం యొక్క విస్తరణ అభివృద్ధికి ప్రోత్సాహం కల్పించడమే పాఠశాల మరియు విద్య ప్రక్రియ యొక్క అంతిమ లక్ష్యం అని వాదించాడు. అనేక మంది ఆలోచనాపరులు, విద్యావేత్తలు విద్య మరియు సమాజాల మధ్య ఉన్న సంబంధం గురించి చర్చించారు. వారిలో ముఖ్యులుగా లియోటాల్‌స్టాయ్ ఆంటోనియో గ్రామ్‌స్కి, పాలోఫ్రైరే, బ్రసిల్ బెర్న్‌స్టెయిన్, ఇవాన్ ఇల్లిచ్, పియరీ బౌర్డీయు, రవీంద్రనాథ్ ఠాగూర్, సర్వేపల్లి రాధాకృష్ణన్, మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధీ మొదలయినవారు.

నోట్స్

**విద్య – సాంఘిక విధులు**

విద్య ప్రజలందరితో సంబంధాన్ని కలిగి ఉంటుంది. అన్ని సమాజాల ప్రాథమిక సామాజిక అవసరంగా పరిగణింపబడుతుంది. జాన్ డ్యూయీ దృష్టిలో విద్య సామాజిక అవసరంగా కొన్ని ప్రధాన విధులను నిర్వహిస్తుందని చెప్పటం జరిగింది. వాటిని క్రింది విధంగా చూడవచ్చు.

ఎ) **సాంస్కృతిక ప్రసారంగా విద్య :** మానవులు ప్రపంచ నిర్మాతలు. అటువంటి సృష్టి దాని సంరక్షణను సంస్కృతిని ప్రసారంగా రాబోయే తరాలకు అందించటమే సమాజం యొక్క విధి, సాంస్కృతిక వారసత్వం తరువాతి తరానికి సంరక్షించబడతాయి మరియు ప్రసారం చేయబడతాయి. సంస్కృతి, సంప్రదాయం, నైపుణ్యం మరియు అవగాహనను సమాజం యొక్క కొత్త సభ్యులకు ప్రసారం చేయడమే విద్య యొక్క అతి ముఖ్యమయిన పాత్ర. అందువల్ల ఈ సంస్కృతి, సమాజ విద్యల మధ్య అత్యంత సాధారణ సంబంధం ఉంటుంది. ఇప్పుడు మీరు సంస్కృతి అంటే ఏమిటో తెలుసుకునేందుకు ఆసక్తి కలిగి ఉండాలి. సంస్కృతికి సమాజానికి విద్యకు గల సంబంధాన్ని గురించి తెలుసుకోవాలి. సంస్కృతి అనేది విస్తృత పదం మానవ సమాజానికి సంబంధించిన అన్ని విషయాలు ఇది కలిగి ఉంటుంది. ఇ.బి. టైలర్ అనే బ్రిటిష్ సాంఘిక మానవ జాతి శాస్త్రవేత్త సంస్కృతిని ఈ విధంగా నిర్వచించాడు. "ఒక సమాజంలోని మనిషి చేత పొందిన జ్ఞానం, నమ్మకం, కళ, చట్టం, నీతులు, ఆచారాలు మరియు ఇతర సామర్థ్యాలు, అలవాట్లు సంక్లిష్టతల మొత్తం". సమాజం ప్రారంభం నుండి సమాజంలోని వివిధ సంస్థల ద్వారా కుటుంబం, సంఘం మరియు ఇతర అధికార సంస్థలు లాంటివి సమాజాన్ని అవగాహన చేసుకొనేందుకు శిక్షణ ఇచ్చే యంత్రాంగం ప్రతి సమాజంలో ఉంటుంది.

బి) **అసమానతలు అంతరాల తొలగింపు :** విద్య మనకు జ్ఞానాన్ని ఇస్తుంది. జ్ఞానం శక్తివంతమైనది. విద్య అనేది సామాజిక సమస్యలు పరిష్కరించటం ద్వారా సమాజంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. రవీంద్రనాథ్ ఠాగూర్ ఈ విషయం పై ప్రస్తావిస్తూ "మన సమస్యకు పరిష్కారం కనుగొనేటప్పుడు ప్రపంచంలోనే పరిష్కారం కావాలంటే ప్రపంచ సమస్యను పరిష్కరించు కోవటానికి భారతదేశము సహాయపడుతుంది. అది మానవజాతికి తోడ్పాటుగా ఉంటుంది. భారతీయ సంప్రదాయ విద్యావ్యవస్థ అందరికీ బహిరంగంగా లేదు. మరియు ఏకరూపత కలిగిలేదు. సాంఘిక ఆర్థిక అసమానత్వం సృష్టించిన హేతుబద్ధత భారంగా కాకుండా మత ప్రయోజనం ఆధారంగా ఏర్పడింది. స్వాతంత్ర్యం తరువాత రాజ్యాంగ నిబంధనలు (అధికరణ 21 – ఎ మరియు 45) ఈ శ్రేష్ఠమయిన విధానం నుండి సమతావాది విధానానికి మార్చాయి. సాధికారిత ప్రక్రియ పలు ఆనుభావిక అధ్యయనాల్లో పరిశీలించడం జరిగింది. ఐక్యరాజ్య సమితి సహస్రాబ్ది అభివృద్ధి లక్ష్యాలు (2000) ఎనిమిది లక్ష్యాలను లక్ష్యంగా పేర్కొన్నాయి. దీనిలో రెండు ముఖ్యమైనవి. మొదటిది సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించటం, రెండవది లింగసమానత్వం. భారతదేశంతో సహా 189 దేశాలచే ఇవి ఆమోదించబడ్డాయి. ఈ లక్ష్యాలను

అనుసరించి భారతదేశం ఎన్నో కార్యక్రమాలు రూపొందించింది. దానిలో భాగంగా సర్వ శిక్షా అభియాన్, ఒక జాతీయ అక్షరాస్యత కార్యక్రమం, మహిళా అక్షరాస్యతకు అనేక కార్యక్రమాలు రూపొందించటం జరిగింది. వాటిలో మహిళా సమాఖ్య, కస్తూరిబాయి గాంధీ బాలిక విద్యాలయం (కేజిబివి) మొదలయినవి ముఖ్యమైనవి.

ఇప్పటి వరకు ప్రాంతీయ అసమానతలు, ఏ ప్రాంత అభివృద్ధికి సంబంధించినంత వరకు ఆ ప్రాంతం యొక్క విద్యా హోదాతో సంబంధం కలిగి ఉంటుందని తెలుసుకున్నాము. అందువల్ల ప్రాంతీయ అభివృద్ధి అనేది ఆ ప్రాంత విద్య ఆరోగ్యం మరియు ఆర్థిక స్థితిపై ఆధారపడి ఉంటుంది.

సి) **సామాజిక చైతన్యం మరియు సామాజిక మార్పు :** సామాజిక స్తరీకరణ అనేది సార్వత్రిక సామాజిక వాస్తవం. సాంఘిక చైతన్యం ఏ సమాజంలోనైనా సాంఘిక సోపాన క్రమంలో వ్యక్తిగత మరియు సమూహస్థానం లేదా స్థితి యొక్క ఉద్యమాన్ని సూచిస్తుంది. సాంఘిక చైతన్యం యొక్క కారకాలు ముఖ్యమైనవి రెండు అవి (1) విద్య (2) ఆదాయ స్థితి. ఇప్పుడు ఉచిత విద్య తప్పనిసరి. విద్య ఒకరికి విద్యా మరియు ఆదాయ హోదాను మెరుగుపరచడానికి అవకాశం కల్పిస్తుంది. స్వాతంత్ర్యానికి పూర్వం విద్యా అవకాశాలపై కొన్ని నిబంధనలు ఉండేవి. స్వాతంత్ర్యం తర్వాత విద్యపై అందరికీ సమాన అవకాశాలు కల్పించారు.

డి) **నూతన పరిజ్ఞాన అభివృద్ధి :** విద్య అంటే జీవితంలో విజయాన్ని సాధించేందుకు జ్ఞానాన్ని సంపాదించుకోవడమే. విద్య ద్వారా కొత్త జ్ఞానాన్ని అభివృద్ధి చేయటం లేదా కొత్త అవసరాలకు అనుగుణంగా ఉన్న జ్ఞానాన్ని పెంపొందించుకోవటం జరుగుతుంది. అవసరం ఆవిష్కరణకు తల్లిలాంటిదని మనందరికీ తెలుసు. ఆదిమానవుడి సమాజం నుండి ప్రస్తుత ఆధునిక సమాజం వరకు ఎన్నో ఆవిష్కరణలను, మార్పులను మనం గమనించవచ్చు. ప్రపంచ నాగరికతల ప్రాచీన అభివృద్ధిలో లోహాలు, అగ్ని మరియు చక్రాలకు సంబంధించిన జ్ఞానం ప్రముఖ పాత్ర పోషించింది. మానవుడు ఆహార సేకరణ దశ నుండి స్థిరపడిన వ్యవసాయ సమాజానికి ఇది కొత్త మలుపుగా వ్యవహరించింది. అదే విధంగా మానవళి చరిత్రలో కొత్త జ్ఞానానికి సంబంధించిన అనేక ఇతర ఉదాహరణలు ఉన్నాయి. వాటిలో ఇంటర్‌నెట్, మల్టీ మీడియా మరియు కమ్యూనికేషన్ వంటి సమకాలీన సాంకేతిక విప్లవం మొత్తం ప్రపంచాన్ని ఒకే గ్రామంగా చేసింది.

ఇ) **వ్యక్తిగత అభివృద్ధి :** ఒక వ్యక్తి జీవితంలో విజయం సాధించడానికి విద్య ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విద్య విద్యార్థులకు బోధన నైపుణ్యాల ద్వారా భౌతికంగా, మానసికంగా మరియు సామాజికంగా వారిని ప్రపంచంలో జీవించేలా సంసిద్ధులుగా తయారుచేస్తుంది. ఉన్నత విద్య, ఆరోగ్య సంరక్షణ నిపుణులను, విద్యావంతులైన ఆరోగ్య సంరక్షణ వినియోగదారులను సిద్ధం చేస్తుంది. ఆరోగ్యకరమైన జనాభాను నిర్వహించడానికి, ఆరోగ్యకరమైన సమాజాన్ని

నోట్స్

నిర్వహించడంలో సహాయపడుతుంది. ఒకవేళ విద్యావంతులైన ప్రజలలోటు ఉంటే ఆ సమాజం అభివృద్ధి ఆగిపోతుంది. అందువల్ల సమాజంలో విద్య పోషించిన ప్రముఖ పాత్రను మనం చూడవచ్చు.

విద్యా వ్యవస్థలో ఆధికారక, అనధికారిక, అనియత విద్యలు అన్నీ కలిసి ఉన్నాయి. ఈ విద్యారూపాల కలయిక సమయం మరియు ప్రదేశంతో మారవచ్చు. అనధికారిక విద్యా ప్రక్రియ అనేది పురాతనమైనది. ఇది సమాజం ఉన్నంతకాలం ఉంటుంది. అధికార అనియత విద్యలు అభివృద్ధి చెందినవి. అనధికార విద్య అభ్యాసకుడు మరియు ఉపాధ్యాయుల మధ్య సంబంధం అభ్యసన సందర్భం మార్చబడి ఉంటుంది. అయితే అనధికారిక విద్య యొక్క లక్ష్యాలు ఎల్లప్పుడూ విలువ వ్యవస్థలో బలంగా పాతుకు పోయి ఉంటాయి. అధికారిక మరియు అనధికారిక విద్యలు రెండూ డిగ్రీలు లేదా డిప్లమాలు మరియు సప్లిమెంటరీలతో ప్రత్యక్ష సంబంధమును కలిగి ఉండవు. ఈ రకమైన విద్య ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ఒకే విధంగా అభివృద్ధి జరగలేదు. ప్రపంచంలో పాఠశాలలు లేకుండా ఉన్న జనాభా శాతం (ప్రపంచ అభివృద్ధి నివేదిక – 2000) అనుసరించి తక్కువ అభివృద్ధి చెందిన దేశాలలో 10% శాతం కంటే తక్కువగా కాకుండా 65% శాతం కంటే ఎక్కువగా కాకుండా అదే విధంగా అభివృద్ధి చెందిన దేశాలలో చాలా తక్కువ వ్యత్యాసం ఉంది. 2% శాతం నుండి 17% శాతం వరకు ఉంది.

ఈ విభాగంలో మీరు విద్య మరియు సమాజానికి మధ్య గల సంబంధాలను సమాజంలో విద్య యొక్క సామాజిక విధులు ముఖ్యంగా దాని అభివృద్ధికి కావలసిన సహకారం గురించి చదివారు.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 3**

గమనిక : ఎ) మీ సమాధానాన్ని 50 పదాలతో వ్రాయండి.

బి) ఈ పాఠ్యముగింపులో ఇచ్చిన సమాధానంతో మీ సమాధానం సరిచూసుకోండి.

1. విద్య సమాజంలో అసమానతలను ఎలా తగ్గించగలదు?

.......................................................................................

.......................................................................................

.......................................................................................

2. విద్య అభివృద్ధికి ఒక ముఖ్యమైన సూచిక – వ్యాఖ్యానించండి.

.......................................................................................

.......................................................................................

.......................................................................................

నోట్స్

## 1.5 సమాజం అంగంగా పాఠశాలలు

ముందు భాగంలో సమాజంలో విద్య పాత్ర గురించి చదివాము. పాఠశాల మన పురోగతికి కట్టుబడి ఉన్న ప్రజాస్వామ్య, ఉదార సంస్థగా పరిగణించబడుతుంది. ఇందుకు విరుద్ధంగా మనం విద్యా వ్యవస్థకు ముఖ్యంగా ఆధిపత్య సంస్కృతి అ సమానత్వ మరియు క్రమబద్ధమైన సమాజానికి, సమాజం యొక్క ప్రభావాన్ని చర్చిస్తాము. పాఠశాల సమాజం యొక్క భాగంలో ఉపాధ్యాయుడు, విద్యార్థి మరియు తల్లిదండ్రులలో ఎక్కువగా అసమానత్వం, క్రమబద్ధమైన సమాజం నుండి వచ్చిన వారే. పాఠశాలలు ఒంటరిగా ఉండలేవు. విద్యా వ్యవస్థ అభివృద్ధిలో సమాజం కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సామాజిక, సంస్కృతి కారణాల పాత్ర రాజకీయ పరిస్థితులు మరియు ఆర్థిక పరిసరాలు విద్యా సంస్థల స్వభావం, దాని లక్ష్యాలు మరియు పాఠ్య ప్రణాళిక అభివృద్ధిని నిర్ణయిస్తాయి.

**విద్యా ప్రక్రియకు సమాజం యొక్క ప్రభావం**

ఎ) **సాంఘిక – సాంస్కృతిక ప్రభావం :** ఏ సమాజం యొక్క విద్య అయినా దాని సాంఘిక, సాంస్కృతిక అంశాలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉంటుంది. విద్యా ప్రక్రియ ద్వారా సాంఘిక నిర్మాణం, సాంఘిక ప్రమాణాలు మరియు విలువలు మార్పు చెందాయి. పాఠశాల అనేది మానవ సమాజం యొక్క సృష్టి. ఇది ప్రస్తుత తరంలో ఉన్న సంస్కృతి విషయాలను తరువాత తరానికి బదిలీ చేయడానికి ఏర్పడిన గొప్పసంస్థ. అనధికారిక నిర్మాణంలో సామాజికీకరణ ప్రక్రియలో సంఘం బదిలీకరణ జరగటం లేదా సంఘ సభ్యుల నియమాలు మరియు విలువలు మార్చటం ద్వారా విద్యా వంతులను చేస్తాయి. సంప్రదాయ బద్ధంగా విద్య మతం అనే సంస్థల ద్వారా కూడా నిర్వహించబడుతుంది. క్రిష్టియన్ మిషనరీలు, ఇస్లామిక్ మదర్సాలు, బౌద్ధుల మఠాలు మరియు ఇతర సంస్థలు అందించే విద్య, ఈ మత సంస్థలలో విద్య నర్థించేవారు, వారి మత పరమైన ఆదర్శాలను అభ్యసిస్తారు. ఇవి పరిమిత స్థాపిత మతాలు కాదు. ప్రతి సంఘం కూడా వారి నిబంధనలను విలువలను ప్రసారం చేస్తూ ఉంటుంది. విద్య మరియు సామాజికీకరణ ప్రక్రియలో సమాజం యొక్క పక్షపాతాలు మరియు తేడాలు సామాజీక స్తరీకరణ మరియు స్వాభావిక అసమానతలు వంటివి కూడా మన సమాజంలో కనిపిస్తాయి. శ్రేష్ఠ సంస్కృతి యొక్క ఆధిపత్యం, లింగ అసమానత మరియు ఇతర సాంఘిక సంస్కృతి లక్షణాల ఆధిపత్యం యువతరాలకు బదిలీ చేయబడిన లక్షణాలు. పియర్ బోర్దియు ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త దృష్టిలో “విద్య అనేది ఆధిపత్య తరగతి యొక్క సంస్కృతిని శాశ్వతం చేస్తుంది’ అని దీనినే అతను “సాంస్కృతిక పునరుత్పత్తి” అని పిలిచాడు. అదే విధంగా పాలోఫ్రెయిరీ పరిశీలనలో బోధన ప్రక్రియ, బోధన పద్ధతి, భాషలు అణిచే వారిగా మరియు అణిచివేయబడేవారుగా భేదాలు సృష్టించబడ్డాయి. నేడు పాఠశాల యొక్క పాత్రలు ఎక్కువగా ఉన్నాయి. నైతిక ఆధికారికంగా ఉన్న పాఠశాల, వృత్తి కోసం ప్రజలను సిద్ధం చేయటం, పాఠశాల సంఘంలోని ఆధిపత్య వర్గానికి లోబడి ఉండదు.

బి. **ఆర్థిక అంశాలు :** భారత రాజ్యాంగం విద్యపై కల్పించిన నిబంధన ప్రకారం ప్రజాస్వామ్యంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం ఇంకా అధిక క్లిష్టంగా మారింది. ఎందుకంటే అందరికీ సమాన అవకాశాలు అనేది ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో సాధ్యం కాలేక పోతుంది. ఈ ఆర్థిక ప్రక్రియ ద్వారా ధనిక, పేదవర్గాల మధ్య చాలా ఎక్కువ దూరం పెరిగిపోతుంది. ఆపిల్ (2004) ననుసరించి ఆర్థిక ఉత్పత్తికి సంబంధించిన కొంత పరిజ్ఞానం ఇంజనీరింగ్, మెడికల్ యమ్.సి.ఎ, యమ్.బి.ఎ వంటి అనువర్తిత విద్యాకోర్సుల ద్వారా పొందవచ్చు. భారతదేశంలో ఇలాంటి కోర్సులకు బాగా డిమాండ్ ఉంది. అందువలన ఏ ప్రాంత అభివృద్ధి అయినా విద్య మానవ అభివృద్ధి తప్పనిసరిగా ఆర్థిక అంశాలపైనే ఆధారపడి ఉంటుంది. 'సమాజంలో శక్తి మరియు ఆధిపత్యం పొందటానికి ఆర్థిక వ్యవస్థ ప్రాథమిక నిర్మాణంగా' కార్ల్‌మార్క్స్ భావించాడు. విద్యా వ్యవస్థ సమాజంలోని ఆధిపత్య విభాగాన్ని నియంత్రించే చట్టబద్ధమైన నియంత్రణంలో కూడా ముఖ్య పాత్రను పోషిస్తుంది. అందువలన ఆర్థిక వ్యవస్థ నియంత్రణకు, సంపదను సృష్టించడానికి, సంపదను నిలకడగా ఉంచటానికి వీటిన్నింటికి సమాజంలో చట్టబద్ధతను కల్పించటంలో విద్యకు ప్రాముఖ్యత ఉంది.

**రాజకీయ పరిస్థితులు మరియు దాని ప్రభావం**

రాజ్య స్వభావం, రాజకీయ పార్టీలు, దాని ఆదర్శాలు విద్యా వ్యవస్థను సమాజంలో దాని స్వభావాన్ని, విధానాన్ని నిర్దేశిస్తాయి. ప్రజాస్వామ్య దేశాలు ఆదర్శ ప్రజాస్వామ్యం విద్యను అభివృద్ధి పరుస్తాయి. అయితే స్వాభావిక అసమానత ఈ దేశాల బలహీనత, భారతదేశ ప్రజాస్వామ్యం సాధారణ పాఠశాలవ్యవస్థ లక్ష్యాన్ని సాధించలేకపోయింది. అన్ని ప్రజాస్వామ్య సమాజాలు అందరికి విద్యను అందించటంలో విఫలం అయ్యాయి. ప్రత్యక్షంగా అణిచివేతకు గురికాబడిన మరియు విరుద్ధంగా సామ్యవాద దేశాలు సాధారణ విద్య వ్యవస్థను వాదిస్తూ, తమ సొంత రాజకీయ సిద్ధాంతాలను ఆపాదిస్తూ ప్రజలు లౌకిక విద్యను అభ్యసిస్తారు అని చెప్పుకుంటున్నాయి. కమ్యూనిస్టుపాలన కలిగిన దేశాలు అయిన రష్యా మరియు నాజి. సామ్యవాద సూత్రాలను అనుసరించే జర్మనీ ఈ రెండు దేశాలు దీనికి మంచి ఉదాహరణలుగా చెప్పవచ్చు. 1933లో నాజీ ప్రభుత్వ అధీనంలో జర్మనీ విద్యా వ్యవస్థ పాఠశాలలు పిల్లలను నాజీ సిద్ధాంతాలను ప్రశ్నించే విధంగా కాకుండా వాటిని అంగీకరించే విధంగా వారిని తయారుచేయడానికి రూపొందించబడింది. అదే విధంగా రష్యా 1917 తరువాత వారి విద్యా విధానాన్ని కమ్యూనిస్ట్ ఎజెండాను కొనసాగించడానికి ఉపయోగించారు. విద్యాసంస్థలు అనేవి సత్యశోధనకు కాకుండా రాజకీయ సాంఘికీకరణ స్థానంగా మారాయి.

పైన తెలిపిన కారకాలు విద్యా వ్యవస్థ అభివృద్ధిపై లోతుగా ప్రభావం చూపాయి. పై మూడు కారకాలతో పాటు సమాజం యొక్క చరిత్ర, భౌగోళిక సందర్భం మరియు ఇతర సంక్లిష్టత అంశాలు పరోక్షంగా విద్య ప్రక్రియను, సమాజం యొక్క మొత్తం అభివృద్ధిని ప్రభావితం చేశాయి. ఈ ప్రభావితం అయిన అంశాలు ఉన్నప్పటికీ సామర్థ్యంలో తేడాలు మరియు కుటుంబ నేపథ్యం కలిగిన పిల్లలు

నోట్స్

పాఠశాల సమాజంలో సభ్యత్వం, సమాన గౌరవం, సమానంగా ప్రత్యేక సామర్థ్యాన్ని అభివృద్ధి పరుచుకొన్నారు.

ఈ చివరి విభాగంలో మీరు విద్యా ప్రాముఖ్యత గురించి సమాజం యొక్క పాత్రను గురించి అధ్యయనం చేశారు. ప్రత్యేకంగా సమాజంలో మూడు అంశాలు సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక మరియు రాజకీయ పరిస్థితి, విద్యా వ్యవస్థ అభివృద్ధికి సమాజం యొక్క పాత్రను గురించి తెలుసుకున్నారు.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 4**

సూచన ఎ) మీ సమాధానాన్ని 50 పదాలలో రాయండి.

బి) ఈ పాఠ్య ముగింపు భాగంలో ఇచ్చిన దానితో మీ సమాధానాన్ని పరిశీలించుకోండి.

1. విద్యా వ్యవస్థను ప్రభావితం చేసే సామాజిక – సాంస్కృతిక విభాగాలు ఏవి? వాటిని రాయండి.

   ........................................................................................

   ........................................................................................

   ........................................................................................

2. సామ్యావాద రాజ్యం విద్యా వ్యవస్థను ఎలా ప్రభావితం చేస్తుందో వ్రాయండి.

   ........................................................................................

   ........................................................................................

   ........................................................................................

## 1.6 సారాంశం

ఈ విభాగంలో మీరు సమాజ భావనను చదివారు. దాని ప్రాథమిక సంస్థలు అయినటువంటి కుటుంబం, మతం, విద్య, రాజకీయ మరియు విద్యావ్యవస్థ వాటి సామూహిక పాత్ర సమాజంలో ఎలా కొనసాగించాయో తెలుసుకున్నాము. భారతీయ సమాజం లోతుగా పాతుకుపోయిన చరిత్రలో ఎలా అభివృద్ధి చెందిందో అని కూడా నేర్చుకున్నాము. చరిత్ర ప్రధాన సంఘటనలను వర్ణించటమే కాకుండా ఐక్యత మరియు వైవిధ్యం ప్రత్యేక పాత్రను, ఒకే భారతీయ సంస్కృతిని కొనసాగింపజేసింది. సమాజం మరియు దాని విద్యా వ్యవస్థను అర్థం చేసుకోవటానికి సంస్కృతి చాలా ముఖ్యమైనదని మన అందరికి తెలిసిందే.

సమాజం ఆరంభమైనప్పటి నుండి విద్య మరియు సమాజం చాలా దగ్గరి సంబంధాలను కలిగి ఉన్నాయి. ఒకవైపు విద్య సమాజంలో వివిధ సామాజిక పాత్రలను నిర్వహించటానికి వ్యక్తిని సిద్ధం చేస్తుంది. మరోవైపు విద్యా స్వభావం సంస్కృతిని సాంఘికీకరణ వ్యవస్థ ద్వారా సమాజం

నోట్స్

యొక్క సభ్యులకు ప్రసాదించబడుతుంది. ప్రతి సమాజం సాధారణ స్థితి నుండి క్లిష్టతరమైన వ్యవస్థను కలిగి ఉంటుంది. యువతరాన్ని సొంత వ్యవస్థలో విద్యావంతులను చేసి వారికి అనుగుణంగా సంస్థలను అభివృద్ధి చేస్తుంది. పైన తెలిపిన చివరి రెండు భాగాలు అవగాహనకు అంకితమైనవి. మొదటిది సమాజంలో విద్య అనేక విధులను కల్గిఉంది. ఇది జ్ఞానాన్ని మరియు సంస్కృతిని ప్రసారం చేస్తుంది. మానవుడు భూమిపై ఇతర జంతువుల కంటే భిన్నంగా ఉంటాడు. రెండవది విద్య సమాజంలో ప్రముఖ పాత్రను పోషిస్తుంది.

## 1.7 మీ ప్రగతిని సమీక్షించుకోండి – సమాధానాలు

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 1**

1. సమాజం పాత్ర మరియు హొదా ద్వారా వివరించబడిన నెట్‌వర్క్. మాకైవర్ మరియు పేజ్ దృష్టిలో" సమాజం అనేది ఉపయోగం, ప్రక్రియల వ్యవస్థ మరియు అధికారం అనేక సమూహాల, విభాగాల పరస్పర సహకారం యొక్క స్వేచ్ఛను, మానవ ప్రవర్తనను నియంత్రించేది.

2. ప్రతి సమాజంలో కుటుంబం ఒక ప్రాథమిక విభాగం. ఇది పిల్లలకు మొదటి పాఠశాల. ఎందుకంటే వారు తమ మొదటి అభ్యసనాన్ని ఇక్కడే ప్రారంభిస్తారు. ఇది సమాజంలో అనేక విధులను నిర్వహిస్తుంది. వ్యక్తిగత జీవితం నుండి వైవాహిక జీవితంగా మార్చడానికి కృషి చేస్తుంది. చట్టబద్ధమైన సంతానం, యువకులపై శ్రద్ధను, మానవ ప్రవర్తనను నియంత్రించేదిగా, కనీస వినియోగం కోసం ఒక ఆర్థిక విభాగంగా పనిచేస్తుంది. ఇది వివాహం, రక్తసంబంధం వంటి పాత్రల కలిగిన ఇతర సంస్థలతో కలిసి పనిచేస్తుంటుంది.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 2**

1. భారతీయ సమాజాన్ని అర్థం చేసుకొనేందుకు ఐక్యత యొక్క క్రింది లక్షణాలు చాలా ముఖ్యమైనవి.

   ఎ) భారతీయ ఉపఖండంలోని భూభాగసమగ్రత

   బి) సాధారణ సంస్కృతి కార్యక్రమాలు, భారతీయ చరిత్రను ప్రతిబింబిస్తుంది.

   సి) భారతదేశం మొత్తం ఒకే వర్ణ నమూనాను మరియు వర్ణాశ్రమ వ్యవస్థను ఆవరించి ఉంది.

   డి) భారతీయ ఉపఖండంలోని దీర్ఘకాల సాధారణ చరిత్ర భారతదేశ ఏకైక సాంస్కృతిక సంప్రదాయం దాదాపు 5000 సంవత్సరాల పూర్వ సమాజం కంటే ముందు ఉన్న సాంస్కృతిక సమైక్యాత్మకం యొక్క సమ్మేళనం భారతీయ ప్రత్యేకతను తెలియజేస్తుంది.

2. చారిత్రాత్మకంగా భారతదేశానికి ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి వలస వచ్చిన సమూహాలు అనేకం ఉన్నాయి. వారిలో యూరప్, ఆసియా, శకులు, పార్థియన్‌లు, కుషానులు, మంగోలులు, మొఘల్‌లు, పోర్చుగీసువారు, బ్రిటీష్, ఫ్రెంచ్, డచ్ మరియు ఇతరులు.

నోట్స్

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 3**

1. అసమానత, మరియు అంతరాలు అను సమస్యలను పరిష్కరించడంలో విద్య సమాజంలో ప్రముఖపాత్రను పోషిస్తుంది. విద్య ద్వారా ప్రతి ఒక్కరు జ్ఞానాన్ని పొందవచ్చు మరియు వారి సాంఘిక, ఆర్థిక హోదాను మెరుగుపరుచుకోవచ్చు. అందువలన, విద్య ద్వారా హోదాను పెంచుకోవడం, శక్తి పొందడం మరియు సాధికారిత ప్రక్రియలో కూడా పాల్గొనవచ్చు. మహిళల అక్షరాస్యత మరియు మహిళా సాధికారతకు తీసుకున్న చొరవను ఇది చాలా వివరిస్తుంది. అదే విధంగా ప్రాంతీయ అభివృద్ధి, ఆరోగ్యం, ఆర్థికస్థితి మరియు ఏ ప్రాంత అభివృద్ధి అయినా విద్య పైనే ఆధారపడి ఉంటుంది.

2. విద్యను సాధారణంగా సమాజానికి పునాదిగా భావిస్తారు. ఇది సమాజానికి అవసరమైన అర్థిక సంపద, సామాజిక సంపద మరియు రాజకీయ స్థిరత్వాన్ని తీసుకువచ్చే గొప్ప విధిని కల్గి ఉంటుంది. ఇది ఏ సమాజ అభివృద్ధి అయినా, ఏ ప్రాంత అభివృద్ధిలోనైనా ముఖ్య సూచికగా ఉంటుంది. విద్య మనకు జ్ఞానాన్ని ఇస్తుంది. జ్ఞానం అంటే శక్తి. నేడు ఒక వ్యక్తి లేదా సమాజం యొక్క అభివృద్ధిని విద్యా స్థాయిని ద్వారా నిర్ధారించడం అనేది ఒక ముఖ్యమైన ప్రమాణంగా చెప్పవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఈ వాస్తవాన్ని వరల్డ్ డెవలప్‌మెంట్ బోర్డు, (డబ్ల్యుబి), హ్యూమన్ డెవలప్‌మెంట్ రిపోర్ట్ (యుఎన్), సోషల్ డెవలప్‌మెంట్ రిపోర్టు (సిఎస్‌డి) లాంటి సంస్థలు ఆమోదించాయి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి – 4**

1. ఏ సమాజంలోనైనా విద్య దాని సాంఘిక – సాంస్కృతిక అంశాలతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉంటుంది. విద్యా ప్రక్రియ అనేది సాంఘిక నిర్మితి, సాంఘిక నిబంధనలు మరియు విలువల వ్యవస్థ ద్వారా పరిణామం చెందింది. మానవ సమాజంచే సృష్టించబడ్డదే పాఠశాల. ఇది సాంస్కృతిక విషయాలను ఒక తరం నుండి మరొక తరానికి బదిలీ చేస్తూ ఉంటుంది. అందువలన పాఠశాల సమాజంలో భాగం. ఉపాధ్యాయుడు, విద్యార్థి మరియు తల్లిదండ్రులు ఒకే అసమాన మరియు స్తరీకరణ చెందిన సమాజం నుండి రావటం జరిగింది. పాఠశాలలు ఒంటరిగా మనుగడ సాగించలేవు.

2. రాజ్య స్వభావం, రాజకీయ పార్టీలు దాని ఆదర్శాలు మరియు విద్యావ్యవస్థను సమాజంలో దాని స్వభావాన్ని, విధానాన్ని నిర్దేశిసాయి. సామ్యవాద దేశాలు సాధారణ విద్యను వాదిస్తూ తమ సొంత రాజకీయ సిద్ధాంతాలను ఆపాదిస్తూ ప్రజలు లౌకిక విద్యను అభ్యసిస్తారు అని చెప్పుకుంటున్నాయి. 1933లో నాజీ ప్రభుత్వ అధీనంలో జర్మనీ విద్యావ్యవస్థ పాఠశాలలు పిల్లలు నాజీ సిద్ధాంతాలను ప్రశ్నించే విధంగా కాకుండా వాటిని అంగీకరించే విధంగా వారిని తయారుచేయడానికి రూపొందించబడింది. అదే విధంగా రష్యా 1917 తరువాత వారి విద్యా విధానాన్ని కమ్యూనిస్టు ఎజెండాను కొనసాగించడానికి ఉపయోగించారు. విద్యా సంస్థలు అనేవి సత్య శోధనకు కాకుండా రాజకీయ సాంఘికీకరణ స్థానంగా మారాయి.

## 1.8 సంప్రదింపు గ్రంథాలు


- Dube, S.C. (1996) Indian society, National Book Trust, New Delhi
- MacIver, R. M. and Page, C.H. (1996) Society: An Introductory Analysis, Macmillan India, Madras
- Apple, Michael (2004) Ideology and Curriculum, Rutledge, New York
- Kumar, Krishna (1992) What is Worth Teaching? Orient Longman, New Delhi
- Antonio Gramsci, David Forgacs, Eric J. Hobsbawm (2000) the Antonio Gramsci Reader: Selected Writings, 1916-1935, New York University Press
- Paul Freire (1970) Pedagogy of the Oppressed, (translated in 1982) Seabury Press, New York
- K.S Singh (1991) The People of India, Anthropological Survey of India, Government of India, New Delhi


## 1.9 పదకోశం/నిర్వచనాలు

1. **సమూహం :** ఒక నిర్ణీత భూభాగంలో స్థిర నివాసం ఏర్పరచుకున్న ప్రజలు వారి మధ్య ఒకే సాంస్కృతిక సంబంధాలు కలిగి ఉండి మనము అను భావన కలిగిన వారినే సమూహం అంటారు. దీనిని స్థిర నివాసం, గ్రామం, నగరం, తెగ లేదా జాతి వంటి పేర్లతో పిలుస్తాము.

2. **సామాజికీకరణ :** ఇది సంఘం మరియు కుటుంబానికి చెందిన ప్రక్రియ. వారి సభ్యులను విద్యావంతులను చేయటం ముఖ్యంగా యువకులను విజ్ఞాన వంతులుగా మార్చటం. సమాజంలోని సభ్యులు సాంఘిక ప్రమాణాలు, విలువలను అభ్యసించారు. సాంఘిక విలువలు చాలా సార్లు చట్టపరమైన మరియు విధాన రూపకల్పనకు అనుగుణంగా ఉండవు. భిన్నంగా ఉంటాయి. అయినప్పటికీ మారుతున్న సమయాన్ని బట్టి సమాజం మారుతుంది.

3. **నియత విద్య :** నియత విద్య వ్యవస్థీకృతమైనది. విద్యా నమూనాకు అనుగుణంగా నిర్దేశించబడిన నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడుతుంది. ఈ విద్యలో నిబంధనలక్ష్యాలు, కంటెంట్ బోధన పద్ధతులు వంటి కఠినమైన పాఠ్య ప్రణాళికను ప్రదర్శిస్తుంది. ఇది సాధారణంగా పాఠశాలలు మరియు విశ్వవిద్యాలయాలు అనుసరించే విద్యా ప్రక్రియకు అనుగుణంగా ఉంటుంది.

4. **అనియత విద్య :** నియత విద్యలా అనియత విద్య బాగా విశేషమైన లక్షణాలతో కూడుకున్నదికాదు. వ్యూహం, విద్యార్థి హాజరు అవసరంలేదు. ఈ విద్య ఉపాధ్యాయునికి మరియు విద్యార్థులకు మధ్య పరిచయాలను తగ్గిస్తుంది. విద్యా కార్యకలాపాలు సంస్థ వెలుపల జరుగుతాయి. గృహ ఆధారిత పఠనం, అప్పగించిన పనులు అన్నీ కూడా దూర విద్య ద్వారా

జరుగుతాయి. ఇది సౌకర్యవంతమైన పాఠ్యప్రణాళిక మరియు బోధన పద్ధతులు, విద్యార్థుల సామర్థ్యం, అవసరాలకు ఆసక్తులకు ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. దీని కోసం వారు స్వంత వేగాన్ని కల్గిఉండాలి. బహిర్గత మరియు దూర విద్య అభ్యసన వ్యవస్థలు, దాని లక్షణాలు అన్ని కూడా అనియత విద్య పరిధిలోకి వస్తాయి.

## 1.10 అభ్యసన కృత్యాలు

1. సమాజం యొక్క వివిధ సంస్థల పాత్రల గురించి వివరించండి.
2. భారతీయ సమాజంలో వైవిధ్యం యొక్క లక్షణాలు వివరించండి.
3. సమాజాన్ని అభివృద్ధి చేయడానికి విద్య యొక్క ప్రధాన పాత్రలు గురించి చర్చించండి.
4. నియత మరియు అనియత విద్య మధ్యగల వ్యత్యాసాన్ని చర్చించండి.
5. సాంఘికీకరణ మరియు విద్య ఎలా సంబంధం కలిగి ఉన్నాయో విశ్లేషించండి.